


సేకరణ-సంపాదకత్వం: కాత్యాయనీ విద్మహే

తెలుగు ఆధునిక సాహిత్యప్రపంచంలో బుచ్చిబాబుగా పసిద్ధులైన శివారాజువెంకట సుబ్బారావు కథా రచయిత, నవలాకర్త, నాటక, నాటికా రచయిత, వ్యాసకర్త, సాహిత్య వివేచనా తత్పరుడు, ఆత్మ కథారచయిత, కవి, చిత్రకారుడు. 1946లో వెలువడిన ఆయన ' చివరకు మిగిలేది' నవలకు తెలుగు నవలా చరిత్రలో ఒక విశిష్టస్థానముంది. ఆయన 60 కథల వరకూ వ్రాశారు. ఆద్యంతాలు - మధ్య రాధ, ఉత్తమ ఇల్లాలు, ఒకే నిద్ర - ఎన్ని కలలు వంటి నాటకాలనూ, శిష్యరక్షిత, ఒమర్ ఖయ్యాం, రాయల కరుణకృత్యం లాంటి నాటికలనూ రాశారు. షేక్ స్పియర్ సాహితీ పరామర్శ చేశారు. ' నా అంతరంగ కథనం' అనే బాల్యజీవితానికి సంబంధించిన ఆత్మకథనూ, 'నన్ను మార్చిన పుస్తకం' అనే తన వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసిన పుస్తక ప్రభావక శక్తి పరిచయాన్నీ రాశారు. బుచ్చిబాబు రచనల్లో ఆయన బహుముఖ సృజనాత్మక సాహిత్య వ్యక్తిత్వాన్ని వెల్లడించేవి ఆయన రాసిన కథలు. కథారచనలో సమకాలిక కథారచయితల కంటే భిన్నంగా తనదైన ధోరణినీ, శైలినీ, కథా శిల్పాన్నీ ఏర్పరచుకున్న రచయిత బుచ్చిబాబు. - ***కేతు విశ్వనాథరెడ్డి (దీపధారులు పుస్తకంలో)***

## బుచ్చిబాబు డైరీలు - సమయం, సందర్భం

**సాంఘిక, ఆర్థిక,** రాజకీయ, వైజ్ఞానిక సాహిత్య కళారంగాలలో చేసిన విశేషకృషివల్ల ప్రసిద్ధికి వచ్చిన వ్యక్తుల జీవితాలను పునర్నిర్మించి తరువాతి తరాలవాళ్ళకందించటానికి ఆయా వ్యక్తులు వ్రాసుకున్న డైరీలను - ఉత్తరాలను మించిన అధికారిక ఆధారాలు వేరేవీలేవు. ముఖ్యంగా సాహిత్య రంగంలో రచయితల వాఙ్మయ జీవిత సూచికలను సిద్ధం చేయటంలో భాగంగా వారి వాఙ్మయ జీవిత విశిష్టతలను వ్యక్తం చేసే డైరీలను - ఉత్తరాలను ప్రచురించటం ప్రయోజనకారిగా వుంటుంది.

డైరీ - దినచర్య రచన. వ్యక్తుల నిత్యజీవిత విషయాలను, కుటుంబ సంబంధాలను, స్నేహ సంబంధాలను, వృత్తిపర విషయాలను మాత్రమే కాక వాళ్ళ అభిరుచులను, అభిప్రాయాలను, కాంక్షలను, ఆంతర్యాలను, అలవాట్లను, ప్రవర్తనారీతులను, ఆశాభంగాలను పట్టి చూపించేది డైరీ. డైరీ వ్రాయటం అంటే వ్యక్తులు తమ అంతరంగాన్ని తామే తమముందు పరిశీలనకు పెట్టుకోవడమన్నమాట. ఏ

దాపరికాలు, భయాలు, వంచనలు లేకుండా అంతరంగాలను విప్పిపరచే వీలుండటం వల్ల డైరీలు చాలావరకు రచయిత అసలైన వ్యక్తిత్వానికి నిలువుటద్దాలుగా ఉంటాయి.

డైరీలు - ఉత్తరాలు ఆ వ్యక్తులకు సంబంధించిన విస్తృత సమాచారాన్నందిస్తాయి. ఈ విస్తృత సమాచారం తత్కాలంలో దానంతటది అదిగా సాధించే ప్రయోజనం పెద్దగా వుండకపోవచ్చు. కానీ తరువాత తరువాత ఆ వ్యక్తులను చుట్టుకుని జరిగే పరిశోధనలకు ముడిపదార్థంగా పనిచేస్తూ మార్గదర్శక సూత్రాలను నిర్దేశించగల స్థితిలో వుంటుందనటంలో సందేహంలేదు. ఈ సందర్భంలో డైరీలను - ఉత్తరాలను చెత్తకింద తీసిపారేసిన వాళ్ళున్నప్పటికి అలాంటి వాటి ఆధారంతోనే వర్జీనియావుల్ఫ్ వంటి రచయితలు చక్కని జీవిత చరిత్రలను రూపొందించిన విషయం గమనించవచ్చు.

ఈ క్రమంలో సామాజిక సాహిత్య రంగాలలోని మనుషుల డైరీలకు మరింత ప్రాధాన్యత ఉంది. సమకాలీన సామాజిక రాజకీయాంశాల పట్ల రచయిత ప్రతిస్పందనా స్థాయిని, చైతన్యాన్ని, రచయిత సాహిత్య దృక్పథం రూపొందుతున్న క్రమాన్ని అర్థం చేసుకొనటానికి ఈ విధంగా డైరీలు వల్ల లభించే విస్తృత సమాచారం తోడ్పడుతుంది. అసలు సాహిత్యరంగంలో డైరీలను ఉత్తరాలను సేకరించి అధ్యయనానికి వీలుగా సంపాదించి ప్రచురించటం పాశ్చాత్య భాషాసాహిత్యాలననుసరించి వచ్చిన సంప్రదాయమే. 1857 తరువాత తెలుగు సాహిత్యంలో వచ్చిన నూతన పరిణామం ఫలితమిది. ఈ క్రమంలో గురజాడ అప్పారావుగారి డైరీలు - లేఖలు, కందుకూరి వీరేశలింగం పంతులుగారి డైరీలు - లేఖలు, విశ్వనాథ సత్యనారాయణగారి డైరీలు - లేఖలు ప్రచురించబడ్డాయి. 2007లో మనసు ఫౌండేషన్ ప్రచురించిన 'రాచకొండ విశ్వనాథశాస్త్రి రచనా సాగరం' పుస్తకంలో 1935 నుండి 1941 వరకు లభించిన రావిశాస్త్రి డైరీలు చేర్చబడ్డాయి

ఆధునిక కాలంలో తెలుగుభాషా సాహిత్య రంగాలలో డైరీలను - ఉత్తరాలను సంపాదించి, ప్రచురించి అధ్యయనావకాశాలను విస్తృతం చెయ్యాలన్న దృక్పథం రోజురోజుకీ బలపడుతున్నది. ఈనాడు అటు రచయితలు - ఇటు విమర్శకులు రచయితల డైరీలను, ఉత్తరాలను బయటపెట్టటం ద్వారా ఆయా రచయితల రచనల గురించి కొత్త కొత్త విషయాలను తెలుసుకోవటం ఎట్లా వీలవుతుందో చెప్తున్నారు.

నిజానికి బుచ్చిబాబు డైరీలను 1983 లోనే బుచ్చిబాబు వాఙ్మయ జీవిత సూచికలో భాగంగా అచ్చువేయటం జరిగింది . 1978-1983 మధ్యకాలంలో చివరకు మిగిలేది నవల మీద పిహెచ్‌డి కి పరిశోధన చేస్తూ బుచ్చిబాబు సాహిత్య వ్యక్తిత్వాన్ని దృక్పథాన్ని అర్థం చేసుకొనటానికి ఆయన సమస్త సాహిత్యాన్ని సేకరిస్తూ అధ్యయనం చేస్తున్న ఆరోజుల తపనను తీర్చిన సాహిత్యంలో బుచ్చిబాబు డైరీలు, ఉత్తరాలు ప్రధానమైనవి. బుచ్చిబాబుగారి భార్య శివరాజు సుబ్బలక్ష్మి గారు విశాల హృదయంతో అవి అన్నీ చూడటానికి నాకు అవకాశం ఇచ్చారు. 1980 మేలో వారం రోజులు, జూన్‌లో వారం రోజులు, జులైలో వారం రోజులు - 1981 జులైలో మరో వారం రోజులు హైదరాబాదులో వారింట్లోనే వుండి డైరీల పని చూసుకోవటం జరిగింది. యింకా మిగిలివున్న డైరీలను నాతోపాటు వరంగల్‌కు తీసుకొచ్చుకోవటానికి సుబ్బలక్ష్మిగారంగీకరించటంతో - తెచ్చుకున్న డైరీలపని 1981 సెప్టెంబర్‌లో కొంత, 1982 జనవరిలో మరికొంత చేసుకోగలిగాను. 1982 మార్చిలో మళ్ళీ ఒకసారి హైదరాబాదు వెళ్ళి మూడు రోజులుండి డైరీల పని పూర్తిచేసుకుని వచ్చాను.

బుచ్చిబాబు వ్రాసుకున్న డైరీలు మొత్తం 18 లభించాయి. వాటిలో మొదటిది 1935 సంవత్సరపు డైరీ. ఆ తరువాత నాలుగు సంవత్సరాల డైరీలు లేవు. 1940 సంవత్సరపు డైరీ ఉంది. ఆ తరువాత ఆరు సంవత్సరాల డైరీలు లేవు. మళ్ళీ 1947-48 సంవత్సరపు డైరీలు వున్నాయి. 1949 సంవత్సరపు డైరీలేదు. 1950 డైరీ వుంది. 1951 డైరీ లేదు. 1952 డైరీ ఉన్నది. తరువాత రెండు సంవత్సరాల డైరీలు లేవు. 1955, 1956 సంవత్సరపు డైరీలున్నాయి కానీ 1957 డైరీలేదు. 1958 నుండి 1967 వరకు మొత్తం పది డైరీలు వరుసగా

ఉన్నాయి. దొరికిన మొదటి డైరీ అంతముందునుండే ఆయన డైరీలు వ్రాయటం ప్రారంభించి వుండటానికి వీలుంది. 1967లో మరణించే వరకు ఆయన డైరీ వ్రాశాడు. అయితే మధ్యలో ఆయా సంవత్సరాల డైరీలు దొరకకుండా పోయినవి 15. వీటిని గురించి శ్రీమతి సుబ్బలక్ష్మిగారు కూడా ఏమీ చెప్పలేకపోయారు. ముఖ్యంగా బుచ్చిబాబు నవలా వస్తువును గురించి ఆలోచించే సమయంలోని డైరీలు దొరకక పోవటం వలన ఆ నవల గురించి తెలియవలసిన రచయిత అంతరంగం వెలుగులోకి రాకుండా పోయింది.

దొరికినంతవరకు డైరీలలో కొన్నిరోజులు అసలేమీ వ్రాయబడలేదు. మరికొన్ని రోజులలో ఎత్తివ్రాసి చూపించదగినంత ముఖ్యవిషయాలు కనిపించవు. అలాంటివాటినన్నింటిని వదిలివేయటం జరిగింది. ఆయన దినచర్యలన్నీ కూడా యథాతథంగా ఎత్తివ్రాయలేదు. వాఙ్మయ జీవిత విశేషాలయిన రచనలు చేయటాన్ని గురించిన వివరాలను, వాటికి సంబంధించిన ఆదాయాలను, చేసిన ఉపన్యాసాలను, సమకాలీన సాహిత్యం, సినిమా మొదలైన కళారూపాలను గురించిన అభిప్రాయాలను, సమకాలీన రచయితలతో వున్న సంబంధ బాంధవ్యాలను దృష్టిలో వుంచుకుని బుచ్చిబాబు డైరీలలోని విషయాలను ఎత్తి వ్రాయటం జరిగింది. ఆ మేరకు బుచ్చిబాబు డైరీలు నా దృష్టి కోణం నుండి ,సాహిత్య సాంస్కృతిక ప్రయోజనాల కోణం నుండి కొంత సెన్సార్ అయినవనే చెప్పాలి.

బుచ్చిబాబు డైరీలు 1935 నుండి లభిస్తున్నాయి. అప్పటికి ఆయనకు 20 సంవత్సరాలు. ఇంటర్మీడియట్ చదువు పూర్తయింది. రచయితగా, చిత్రకారుడుగా, నాటక అభిమానిగా సాహిత్య అధ్యయన పరుడుగా ఆయన రూపొందుతున్న కాలం అది. ఆ కాలంలోనే ఆయన దినచర్య రచన ప్రారంభించారు.. ఇంగ్లీష్ భాషా సాహిత్యాల పట్ల ఆయనలో ప్రత్యేక అభినివేశం బలపడుతున్న కాలం కూడా అది. తరువాత ఆయన ఇంగ్లీష్ సబ్జెక్ట్‌తో బియ్యే చెయ్యటమే కాక ఇంగ్లీష్ ఎమ్మే కూడా చేసారు. అందువల్లనే కావచ్చు ఆయన డైరీలు చాలా వరకు ఇంగ్లీష్‌లోనే ఉన్నాయి. వాటిని ఎడిట్ చేస్తూ ఎత్తి రాసుకొంటున్నప్పుడు నేను ఇంగ్లీష్‌లోనే రాసుకొన్నాను. బుచ్చిబాబు చిత్రకారుడు కూడా కనుక డైరీలలో చాలా వాటికి స్వయంగా చిత్రించి వేసుకొన్న కవరు పేజీలు ఉన్నాయి.

ఈ డైరీలు బుచ్చిబాబు లేఖలే కాక ఆయనకు ఇతర సాహిత్యకారులు రాసిన లేఖలుతో సహా 'బుచ్చిబాబు వాఙ్మయ సూచిక' ను రూపొందించి నా సిద్ధాంత వ్యాసం 'చివరకు మిగిలేది:మానసిక సామాజిక స్రవంతి- నవలా విమర్శ' కు అనుబంధంగా ప్రచురించి ఇప్పటికి 32 ఏళ్ళు. 2015(జూన్ 14)-2016 బుచ్చిబాబు శత జయంతి సంవత్సరం. కొత్తతరాన్ని బుచ్చిబాబు సాహిత్య అధ్యయనం వైపు ప్రేరేపించటానికి బుచ్చిబాబు డైరీలు ప్రచురించటం అవసరమని అదెలా ఆచరణ సాధ్యం చెయ్యాలా అని ఆలోచిస్తున్న తరుణంలో 2015 జూన్ 14న అమెరికాలో వీక్షణం నెలవారీ సదస్సులో నేను పాల్గొనటం జరిగింది. కిరణ్‌ప్రభ గారి ఇంట్లో జరిగిన ఆ సదస్సులో బుచ్చిబాబు సాహిత్యం గురించి మాట్లాడే అవకాశం నాకు లభించింది. ఆ సందర్భంలో సాగిన సంభాషణ ఫలితం బుచ్చిబాబు డైరీలను కౌముదిలో సీరియల్‌గా ప్రచురించటానికి కిరణ్‌ప్రభగారు ఇష్టంగా ముందుకు రావటం. కొత్తతరం పాఠకులకు కొత్త పద్ధతిలో బుచ్చిబాబును చేరువ చెయ్యటం మంచిదే కదా అని నేను 'సరే' అన్నాను. ఇంగ్లీష్‌లో ఉన్న డైరీలను తెలుగు చేసి వేద్దామని కూడా ఆయనే అన్నారు. బుచ్చిబాబు డైరీల ప్రచురణకు సమయం సందర్భం ఇలా సమకూడాయి. ఈ నాడు ఇందుకు అవకాశం కల్పించిన కౌముది నిర్వాహకులు కిరణ్‌ప్రభ గారితో పాటు, ఆనాడు ఈ పనిలో ప్రేరణ అయిన బంగోరె (బండిగోపాలరెడ్డి )గారు ఈ పని ఇంత సమగ్రంగా చేయటానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన శివరాజు సుబ్బలక్ష్మి గారు - నాకెప్పుడూ స్మరణీయులు.

- *కాత్యాయనీ విద్మహే*

(క్రిందటి సంచికనుంచి కొనసాగింపు)

# *1959*

## జనవరి

1.పి.డి కి ప్లాస్టిక్ రొటేటింగ్ కాలండర్ పంపాను(4/8).

2.జీతాల రోజు. సాయంత్రం పురోహిత్ కు. కొత్త స్టేట్స్ మాన్ ప్రొఫైల్స్ 16/,సిగిరెట్ 18/, యార్డ్లీ టాల్కం –మౌసం బ్రిలియంట్ 8/,సెంట్ 3/ రూ

4.ఆఫీసుకు వెళ్లి 11 గంటలకు తిరిగి వచ్చాను. డి. రామలింగం ఉన్నాడు. స్వప్నభంగం వ్యాసం మీద చర్చ.12 గంటలకు తిరిగి వెళ్ళాడు. సాయంత్రం 6 గంటలకు బికేఆర్ దంపతులతో కలసి ఎగ్జిబిషన్ కు. 10 గంటలకు తిరిగి వచ్చాను.

5. జానకి రామ్ నుండి ఉత్తరం. రేడియో వాణి కి వ్యాసం అడిగాడు.

7. చలం మీద వ్యాసం పూర్తయింది.

8. చలం గోష్ఠి. నేను వెళ్ళ లేదు.

10. సారస్వత పరిషత్తులో వేదం వెంకటరాయ శాస్త్రి కి భారతం పై సాహిత్య విమర్శకు బహుమాన ఉత్సవం. విశ్వనాధ ,దేవులపల్లి రామానుజ రావు స్వాగతించారు.

13. విద్యార్ధి పరిషత్ ఫోటో.

16. రేడియో డ్రామా మీద వ్యాసం పూర్తయింది.

17. స్థానం 2.5 రూ టిక్కెట్లు ఇచ్చాడు. ఎగ్జిబిషన్ థియేటర్ లో సారంగధర చూడటానికి భార్య తో వెళ్లాను.

18. లీకాక్ పుస్తకాలు రెండు కొన్నాను. సికింద్రాబాద్ కు ఆటో లో ఒక్కడినే. టెన్ కమాండ్ మెంట్స్ చూసాను. 3/రూ రాత్రి 10 కి ఇంటికి.

19. ఎజె నుండి వ్యాసాన్ని ప్రశంసిస్తూ ఉత్తరం.

21. కవుల జాతీయ సమ్మేళనం తో తీరిక లేకుండా....

23. పెంగ్విన్ జి కె సి వ్యాసాలు,కవిత్వం కొన్నాను.

28. జి కె సి స్వీయ చరిత్ర చదివాను. జి కె సి >జి.కె. చెస్టర్ టన్.

29. మూడు బుషర్ట్ గుడ్డలు,z ప్యాంటు కొని టైలర్ కు ఇచ్చాను. ఇన్సూరెన్స్ కు 75 రూ కట్టాను.

31. జానకి రామ్ నుండి వాణి వచ్చింది. పైడిరాజు రంగుల చిత్రంతో –అతను వేసే చివరి సంచిక. బుక్ లవర్స్ కు వెళ్లాను. ఎవిరి మాన్స్ ఎన్సైక్లోపీడియ 12 సంపుటాలుగా వచ్చింది. వెల –204+సేల్స్ టాక్స్ 5. 20వరకు తగ్గించాడు.మొత్తం 190రూ 30 రూ చెల్లించి పుస్తకాల సెట్ తెచ్చుకున్నాను.

# ఫిబ్రవరి

1. రెండేళ్ళ తరువాత కలసిన మధుబాబుతో ఈ ఉదయం రెండు గంటలు గడిపాను. నవలా సిద్ధాంతాలు,సృజన కళలు చర్చకు వచ్చాయి. సాయంత్రం 6 గంటలకు భార్య ను తీసుకొని భానుమూర్తి ,డి ఎ లతో కలిసి ఎగ్జిబిషన్ కి . ఆకుపచ్చ టేబుల్ క్లాత్ 3/9 కి కొన్నాను.

3. ఎవ్విరి మాన్స్ ఎన్సైక్లో పీడియా చదువుతూ ... పెంగ్విన్ నుండి కొత్త పుస్తకాల అలమర వచ్చింది. 60/రూ.

4. ఎన్సైక్లో పీడియ చదువుతూ ..

5. బొంబాయి నుండి అనిల్ మెటల్ కాలండర్ పంపాడు.

7. సాయంత్రం 6 గంటలకు యాబిడ్స్ కు. పుస్తకాల అట్టల కోసం ప్లాస్టిక్ కవర్ తెచ్చాను.

8. ఉదయం మధుబాబు ,రామలింగం వచ్చారు. 12.30 వరకు ఉన్నారు. జీవితం ,కళలు అనే అంశంపై సంభాషణ నడిచింది. మళ్ళీ వాళ్ళిద్దరూ సాయంత్రం 5 గంటలకు వచ్చారు. 6.30 కి వాళ్ళతో బార్య తో కలిసి ఎగ్జిబిషన్ కు. ఈ సంవత్సరానికి చివరి సందర్శన. శాంతి నికేతన్ ముగ్గురు మనుషులు ,బ్లాక్ క్లే 5/8రూ ,పాపియర్ మాచే (Papier Mache) తో చేసిన తెల్ల ప్రాచీన రూపం 1/4రూ కొన్నాను. మధుబాబుకు పాకెట్ డైరీ ,రామలింగానికి ఒక బొమ్మ ... సౌందర్యాన్వేషణ 4 పేజీలు రాసాను.

9. సెలవు పెట్టాను. సౌందర్యాన్వేషణ పూర్తి చేసాను.'కొరడా' ను కాగితం ముక్కలు –గాజు పెంకులుగా తిరిగి రాయటం ప్రారంభించాను.

10. కథ పూర్తి చేసాను. జి. వెంకట సుబ్బయ్య చలం పై రాసిన పుస్తకం అందింది. నా అభిప్రాయం ,ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి నివాళి ఉన్నాయి.

11. లింగయ్యకు రెండు కథలు విద్యార్థికి చలం పై వ్యాసం పంపాను.

14. సాహిత్య అకాడెమి నుండి కవితకు పారితోషికం 10/రూ మనియార్డర్ వచ్చింది.

15. మధుబాబు వచ్చాడు.కింగ్స్ వుడ్ మనిషి డబ్బు తీసుకు వెళ్ళటానికి వచ్చాడు. 1116/రూ ఇచ్చాను. డైనింగ్ టేబుల్ మీద భోజనం ప్రారంభించాం. 'కడసారి కోరిక' తిరిగి రాసాను. కొత్త శీర్షిక తీర్పుచేసిన వారికే శిక్ష.

20.ఎంపి రాత్రి 9.30 కి వచ్చాడు. జ్ఞాన నేత్రం ,నా గాజుమేడ ,కాలచక్రం ఒక్కొక్కటి మూడేసి కాపీలు తెచ్చాడు.

22. సాయంత్రం 5 గంటలకు డి. రామలింగం వచ్చాడు. మధుబాబు తన నవలను ఎలా చదివి వినిపించాడో దాని గురించి చర్చిన్చుకున్నాం. ఆ నవలను అతను నాకు అంకితం చేయాలను కుంటున్న విషయం చెప్పాడు. పెన్ పత్రికలో ప్రభాకర్ రాసిన వ్యాసం లో నా ప్రసక్తి ఉందని నవల వస్తువును తానేక్కడి నుండి సంగ్రహించాడో ఆ మూలాన్ని ప్రస్తావించక పోవటం బాగా లేదని విమర్శించాడని కూడా చెప్పాడు. నాకు బాధ కలిగింది. రామలింగానికి అతనికే అంకితం చేసిన పుస్తకాలు మూడు బహూకరించాను. ఆ సందర్భాన్ని ఉత్సవం చేసుకొనటానికి ఇండియన్ కాఫీ హౌస్ కి వెళ్లాం.

23. భార్యతో ,ఎంపి తో కలసి అప్పుచేసి పప్పుకూడు సినిమాకు.

24. రాత్రి ఎన్సైక్లో పీడియా చదువుతూ .. చలం ఆర్టికల్ ను సవరణల కోసం విద్యార్థి వెనక్కు పంపింది.

28. మొక్కపాటి నరసింహ శాస్త్రి 12 గంటలకు వచ్చాడు. 3 గంటలకు అతనితో కలిసి ఇంటికి. చిన్మయానంద ఉపన్యాసానికి .. తత్వ శాస్త్రం మీద ఇంగ్లిష్ లో మాట్లాడాడు. పెద్ద సంఖ్యలో శ్రోతలు ఉన్నారు. కానీ చవక బారు జోకులు ,మాటలు.

# మార్చ్

1. మొక్కపాటితో కలసి కూచిపూడి సెమినార్ కు హాజరయ్యాను.

2. సాహిత్య సమారొహ్ ప్రతిపాదనలు. సీత, అనసూయ సాయంత్రం 4 కు వచ్చారు. మేము 9 మందిమి గోపికి వెళ్లి టీ తాగి 6 గంటలకు ఇంటికి --8 గంటల వరకు వుండి అందరు కబుర్లు. సీతా అనసూయ లిద్దరికీ రెండు పుస్తకాలు ఇచ్చాను. జీతం 542/-

3. ఎల్లోరా పై కథ ప్రారంభించాను.

5. కథ మీద పని చేస్తూ ...

6. అలెగ్జాండర్ & ఫీట్ సినిమాకు... కథ పని ..

7. ఎల్లోరా కథ పని. ఉదయం 11.30 కి బయలు దేరి సుల్తాన్ బజార్ శివుని గుడికి .. 5 రూ పురోహితుడికి ఇచ్చిశివార్చన .సాయంత్రం సుబ్బులుతో రక్త పరీక్షకు.మర్నాడు. రమ్మన్నాడు. అటునుంచి కాలీ క్లాత్ ఎగ్జిబిషన్ -ఫాషన్ పెరడ్ కు. -అక్కడి నుంచి ఒక చారిటి ఉత్సవం చూడటానికి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ కు.

8. కథకు పనిచేస్తూ ... ఎల్లోరాలో ఏకాంత సేవ కథ పూర్తయింది. రాత్రికి మళ్ళీ ఒక సారి చదివి సవరణలు చేసాను.

9. యండమూరి తనకు అంకితం ఇచ్చినందుకు కృతజ్ఞతలు చెప్తూ రాసాడు. విద్యార్థి సంపాదకుడు చలం పై వ్యాసం కోసం అడిగాడు. సాయంత్రం 6 కు ఇంటికి. ఎం.పి 250/రూ మనియార్డర్ పంపాడు.

10. ఎల్లోరా కథ రాస్తూ ...

11. కథ పని .

12. సాహిత్య సమారోహం లో పాల్గొనటానికి నార్ల అంగీకరించాడు.

14. 9. 30 కి జరిగే ఉదయ శంకర్ బృందం నాట్య ప్రదర్శనను చూడటానికి రెండవ తరగతి టిక్కెట్లు ముందస్తుగా తీసుకొన్నాను.6/

15. డి.ఆర్ తో చర్చ. మధుబాబు కూడా మాట్లాడటానికి వచ్చాడు.కలలో కన్నీరు కథ ప్రారంభించాను.

16. లింగయ్య కు కథలు పోస్ట్ చేసాను.

17. సోవియట్ తోలు బొమ్మలాట. అల్లా ఉద్దీన్ అద్భుత దీపం. రాత్రి 9.30 కి నాకు నా భార్యకు 5 రూపాయలు పెట్టి ముందుగా టిక్కెట్లు కొన్నాను. వాస్తవికమైన రంగు రంగుల సెట్టింగులు - అద్భుత మైన ప్రదర్శన. సావిత్రి తదితార్ సినిమా నటులు కూడా వచ్చారు.

18. ఉదయశంకర్ బృందం ప్రదర్శించే నీడల నాటకం చూడటానికి అయిదురూపాయల టిక్కెట్లు కొన్నాను. స్త్రీలు ,పురుషులు వేదిక మీద ప్రదర్శిస్తారు. దీపాలతో వాళ్ళ నీడలు పెద్ద తెర మీద ప్రాజెక్ట్ అయ్యేట్లు చేస్తారు.ప్రభావ వంతమైన కళా ప్రదర్శన. నేపధ్య సంగీతం బాగాలేదు.ప్రదర్శన పూర్తి అయ్యాక నటులందరూ తమతమ వస్త్రధారణాది అలంకారాలతో ప్రేక్షకుల మధ్య తిరిగారు.

19.స్థానం ప్రసంగ పత్రం -నా రంగస్థల అనుభవాలు -హాకీ మాచ్ దృష్ట్యా 10 నిమిషాలకు ఎడిట్ చెయ్యాల్సి వచ్చింది.

20. భరత ముని నాట్యశాస్త్రం అనువదించిన పి.ఎస్. ఆర్. అప్పారావు కు సన్మాన సభ.బెజవాడ గోపాల రెడ్డి అధ్యక్షత. అరిస్టాటిల్ రచన వలే పెద్దది ..క్లాసిక్ రచన-10/రూ ఒక గంట అక్కడ గడిపాను.

21. జి. హెలి రచన గుడ్ ఇంగ్లీష్ కొన్నాను.

22. సంఘమిచ్చిన సందేశం కథ ఆధారంగా 30 నిమిషాలకు నాటకం స్క్రిప్ట్ రాస్తూ గడిపే శాను.సమారోహం కోసం హాస్యాన్ని సమీక్షిస్తూ

మునిమాణిక్యం రాసిన వ్యాసాన్ని తిరిగి రాసాను. నాటకం రాత్రికి పూర్తయింది.

23.సంఘమిచ్చిన సందేశం –రిహార్సల్స్.

24. చంద్ర గ్రహణం రాత్రి 1. 30 కి.

25. సంఘమిచ్చిన సందేశం నాటక కళాకారులతో ... రేడియో రిపేర్ మధాహ్నం 2 గంటలకు .. బిల్లు 55/రూ.

27. బుక్ లవర్స్ కు ఎన్సైక్లో పీడియా కోసం 100 రూ చెల్లించాను.

28. రాత్రి 2 గంటలకు కళా వెంకటరావు గుండెపోటు తో మరణించాడు.

29. ఉదయం డి.అర్ వచ్చాడు. పేవ్ మెంట్ షాప్ కు .. లైఫ్ 5 సంచికలు .. రోజంతా వాటితో గడిచి పోయింది.

30. మహీధరకు అనువాదం కోసం స్క్రిప్ట్ ఇచ్చాను.

31. చలం వ్యాసం విద్యార్ధికి పంపాను. గోరాశాస్త్రి కి నాటకాల పుస్తకం ఇచ్చేసాను.

## ఏప్రిల్

1.హైదరాబాద్ బుక్ హౌస్ నుండి రైటర్స్ఎట్ వర్క్ పుస్తకం 15/ 8 పెట్టి తెచ్చాను. ఆశ్రయం కోరి దలైలామా భారత దేశానికి వచ్చాడు.

2. సమారోహ ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎం.పి ఇటీవల అచ్చయిన కథల బౌండ్ పుస్తకం,300/రూపాయల కు ప్రచురణ కర్తల నుండి రసీదు తీసుకొని వచ్చాడు.

4. ఐలాండ్ ఇన్ ది సన్ సినిమా చూడటానికి ఎమ్బసి కి ––మంచి సినిమా .

5. సుబ్బులుతో కలిసి యువతీ మండలి లో పుస్తకోత్సవానికి ––బూర్గుల ప్రారంభించాడు.కాళోజి, పుట్టపర్తి ,కాటూరి ఉపన్యాసాలు.

7. యండమూరి సాయంత్రం 7. 30కి వచ్చాడు. మధుబాబుకు పరిచయం చేసాను.

9. ఉగాది . విద్యార్ధి చలం వ్యాసం,ఫోటో ప్రచురించింది. విజయవాడ నుండి కవిసమ్మేళనం . మునిమాణిక్యం వారి ఉగాది తీర్మానం బాగుంది.

13.విజయవాడలో గోల్డెన్ జూబ్లి ఉత్సవాలు –రిసెప్షన్ కమిటీ చైర్మన్ జి.ఎస్. రాజుకు ప్రశంసిస్తూ పెద్ద ఉత్తరం రాసాను.

19. భరద్వాజ,మధుబాబు,డి.ఆర్ ,వి. విశ్వనాధం ,సుమతి –పిల్లలు వచ్చారు...కవిత్వం ,నవల గురించి చర్చ.ఆంధ్ర పత్రిక లో ఫోటో వచ్చింది .

20.రైటర్స్ ఎట్ వర్క్ చదువుతూ ...

22. బీ కథ ప్రారంభించాను.

23. ఫ్రాంక్ హన్ (Frank Han) రాసిన మై లైఫ్ అండ్ అడ్వెంచర్స్ పూర్తి చేసాను.

25.కథ రాస్తూ ...

26. డిఆర్ తో భార్యతో కలిసి పెళ్ళిసందడి సినిమాకి. అంజలి ,నాగేశ్వరరావు ... టిక్కెట్లు డిఆర్ కొన్నాడు.

28. ఆత్మవంచన –రమాదేవి తో కలిసి పూర్తి చేసాను.

30. సాయంత్రం నేను డివికె ,స్థానం కలిసి సెంట్రల్ స్టూడియో కి వెళ్ళి గ్రూపు ఫోటో తీసుకున్నాం.

## మే

1. మే డే . బుక్ లవర్స్ కు ఎన్సైక్లో పీడియ బాపతు 36/రూ చెల్లించాను. మామ్స్ పాయింట్ ఆఫ్ వ్యూ 16 రూ కు కొన్నాను. ఇంకా చెల్లించాల్సింది 40 రూపాయలు.
2. మధుబాబు తో గంట కాలక్షేపం. రెండవ కథ పూర్తి చేయలేక పోయాను.డిఆర్ సాయంత్రం 5 కు వచ్చాడు. జయభేరి సినిమాకు వెళ్ళాం. ప్రారంభం లో విసుగ్గా ఉంది. తరువాత మెరుగైంది.

5. డివికె తో కలిసి అయ్యదేవర కాళేశ్వర రావు దగ్గరకు.అతని స్వీయ చరిత్ర నాకెంతో ఇష్టం. అందుకు ఆయనను గౌరవిస్తాను. ప్రత్యేకించి వైదీకి నియోగి భేదాలను గురించిన ఆయన ప్రస్తావనలు మెచ్చుకో దగినవి.

6.ఆఫీసులో చివరి రోజు. సుదీర్ఘ సెలవు ప్రతిపాదన ..

7. 46 రోజుల సుదీర్ఘ సెలవు ఈ రోజు నుండి మొదలు.

8. భార్య తో కలిసి సాయంత్రం 7 గంటలకు ఎ. కాళేశ్వర రావు గారి దగ్గరకు. ఒక గంట మాట్లాడి వచ్చాం.

13. హైదరాబాదు లో మధ్యాహ్నం 2.15 కు బయలుదేరి బెజవాడకు రాత్రి 8.40 కి చేరుకొన్నాను. టిక్కెట్టు రూ 9/10.

14. ఉదయం 8.15 కు మచిలీ పట్నం బయలు దేరాను 1-8-0.ఉదయం 10 గంటలకు చేరాను.రిక్షా లో తెలుగు చర్చికి ఎదురుగా ఉన్న జివి కామేశ్వరరావు గారి ఇంటికి. భార్యతో శేషగిరి రావు దగ్గరకు. రాత్రి 10.30 కి బెజవాడ.

16. ఇప్పనపాడు కు ఉదయం 7 గంటలకు చేరాం. మామ్ ను, వన్ యాక్ట్ ప్లే ను చదువుతూ ...

17. పుస్తకాలు చదువుతూ ... సాయంత్రం పాప పిల్లలు వచ్చారు.

18. 'డంబ్ విట్ నెస్'చదివాను.

19. మామ్ వ్యాసాలు పాయింట్ ఆఫ్ వ్యూ చదివాను –మూడు కోతులు కథ 3 పేజీలు రాసాను.

20. బస్సులో ఆంజనేయులు తో కలిసి కాకినాడకు. చావర్తి సీతారామయ్య గారి కొడుకు పెళ్ళికి హాజరయ్యాను.

21.ఫణి భూషణ రావు వచ్చాడు.

22. ఆంజనేయులు మెయిల్ లో వచ్చిన వేణుమాధవ్ ను తీసుకొచ్చాడు. ప్రయాగ రాలేదు. 4 గంటలకు కారులో ఏడిదకు వెళ్ళాం.వేణుమాధవ్ కార్యక్రమం రాత్రి 11.30 కి ఏర్పాటు చేసారు. సుబ్బారావు పెళ్లి రాత్రి 1.15 కు అయింది.

23. వేణుమాధవ్ /శ్రీ బాబు మొదలైన వాళ్ళు కామేశ్వర రావు తో కారులో తిరిగి వెళ్ళారు. వాళ్ళు ప్రయాగ తో తిరిగి వచ్చారు.ప్రయాగ ప్రదర్శన రాత్రి 11.30 కి ఏర్పాటయింది. ఒంటిగంటి వరకు నడిచింది.

24.యంపి ,ప్రయాగ ,రాజమండ్రి కి మెయిల్ లో వెళ్ళటానికి కారులో బయలుదేరారు. 45 రూపాయల ఖాదీ సిల్క్ ధోవతి ప్రయాగ కు ఇచ్చాను.

31. సుబ్బులు తో రాజమండ్రి కి .తణుకు కు రైలు లో ..

## జూన్

2.రైతు ఎమ్.వీరారెడ్డి ఉదయం 8 కి వచ్చాడు. రెండవపంట వాటా ఒక్కొక్కరికి 571/

3. ద్వారపూడికి మధ్యాహ్నం 12.30కి

4. బాటే (Bate) పుస్తకం చదువుతూ ...

6. బాటే పుస్తకం చదవటం పూర్తయింది. జానకిరామ్ మద్రాస్ నుండి తన పుస్తకం పంపి చాడు.'స్నేహం' ఆదర్శజీవి బుచ్చిబాబుకి-అని అంకితం ఇచ్చాడు.సంతోషంగా సంభ్రమంగా అనిపించింది.

8. మెట్రికా మెడికా, రైటర్స్ఎట్ వర్క్ -పుస్తకాలు చదువుతూ ... పిబిజి నుండి ఉత్తరం.

9. ప్రశాంతంగా గడిపాను. చెస్ ,బాటే కథలు చదివాను. పిబిజి కి 12న వస్తున్నానని తెలుపుతూ జవాబు రాశాను. మాంగల్యబలం సినిమాకు ....

11. ప్రయాణం వాయిదా పడింది. అందువల్ల రాజమండ్రి లో సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని చూడగలిగాం. సాయంత్రం ప్రసాద్ తో తాపేశ్వరం లాక్ స్కెచ్ గీయటానికి వెళ్లాను. ఒక పేద పిల్లవాడి డ్రాయింగ్ చూసాను. పొలాల స్కెచ్ వేసాను.గుడిసెలు,కాలువలు...

12. ఆయిల్ ల్యాండ్ స్కేప్ వేస్తూ ఒక గంట గడిపాను.

14. హడావుడి లేకుండా పుట్టిన రోజు జరుపుకున్నాను.అభ్యంగన స్నానం .. 2 ధోవతులు మామగారికి ఇచ్చాను. ద్వారపూడి వెళ్లాను. ఎంపి దగ్గుమందు ,రెండు పుస్తకాలు- ఎల్లోరా,కలలో జారిన కన్నీరు తీసుకొని వచ్చాడు.

15. ఇంటికి మధ్యాహ్నం 12 గంటలకు చేరుకొన్నాం.

17. సాయంత్రం 4నుండి 6 వరకు ఆయిల్ పెయింట్ కు తుది మెరుగులు దిద్దుతూ ... సుల్తాన్ బజార్ కు వెళ్లి 88/పెట్టి ఓరియంట్ ఫాన్ కొని తెచ్చాం.

19. విధులలో చేరాను.

21.హిమాయత్ నగర్ లో ఇల్లు చూసాం. బేరమాడి అద్దె 110 కి కుదుర్చుకున్నాం. ఇల్లరికం సినిమాకు. వినోదం గానే వుంది. కానీ అసంబద్ధమైన సినిమా.

22. ఉదయం 8 గంటలకు ఆఫీస్ కు . నోరి నరసింహశాస్త్రి రత్నాపహరణం పెద్దనాటకం రికార్డింగ్.

23. పిబిజి తో కలిసి మా ఇంటి మహాలక్ష్మి చూడటానికి సాగర్ టాకీస్ కు. -జమున -మంచి నటన- చక్కనైన కొత్తముఖం.

## జూలై

1. రాజేంద్ర నగర్ నుండి అత్త,మామ వచ్చారు. భార్యతో అత్తతో కలిసి రాత్రి 7.30 కి కొత్త ఇంటికి వెళ్ళి పాలు పొంగించి వచ్చాం.

2. మోడరన్ లైబ్రరీ ఆఫ్ ఆర్ట్ లో కొబెట్(courbat)కొన్నాను 4/8 పెట్టి-

3. నాన్న తద్దినం.

5.సెలక్షన్స్ ఫ్రం మోడరన్ పోయెట్స్ కొన్నాను.

7.బుక్ ట్రస్ట్ మార్కెటింగ్ ఆఫీసర్ ఎల్.ఐ.ఆర్ రావు వచ్చారు. ఒక గంట మాట్లాడారు. కథాసంకలనం ప్రచురణను ప్రతి పాదించాడు.

8.ఇల్లు మారటానికి సెలవు పెట్టాను.

10.కొత్త ఇల్లు సర్దుకొనటం పూర్తయింది.

11. సాయంత్రం బజారుకు అలమరాకు వాల్ పేపర్ కొనటానికి.

12. వాల్ పేపర్ వేసి పుస్తకాలు సర్దటం.

14. ఓరియంట్ లాంగ్వేజస్ కు కొత్త పుస్తకాలు చూడటానికి... లెస్లీ బ్లాంచ్( Leslie Blanch) రచన వైల్డర్ షోర్స్ ఆఫ్ లార్క్ (Wilder shores of Lark )పెంగ్విన్ ప్రచురణ కొన్నాను.

15. రస్సెల్ ఉత్తమ రచనల సంకలనం చూడటానికి పురోహిత్ కు.

18. సెక్స్ అండ్ సోసైటీ,ఒకాబలరీ ఆఫ్ క్రిటిక్స్ తెచ్చాను. హిందూస్తాన్ స్టాండర్డ్ పబ్లిషర్స్ .. ఆధునిక సాహిత్యం పై వ్యాసం. ఒక ఫోటో ప్రచురించారు.

20. కోలిన్ విల్సన్ ( Colin wilson )రాసిన 'అవుట్ సైడర్' చదివాను.

22. మూడు కోతులు కథ పనిచేస్తూ ..

23. డిక్సన్ రాసిన 'ది హ్యూమన్ సిట్యుయేషన్'తెచ్చాను. కథ పని.

25. ఓరియంట్ లాంగ్వేజస్ నుండి న్యూ ఇంగ్లీష్ డ్రమటిస్ట్ స్ తెచ్చాను.

26. మూడు కోతుల కథ ఉదయం 11. 30 కి పూర్తి చేసాను.

28. సెలవు. అమ్మ తద్దినం.

31. రాయప్రోలు గారి ఇంటికి – ఇటీవలి రచన 'ఉత్తర రామ చరిత్ర' కాపీ ఇచ్చాడు. ఎం.ఎస్ చక్రవర్తి వ్యాసం అడుగుతూ ఉత్తరం రాసాడు.

## ఆగస్ట్

1. 548/-జీతం.

4. మద్రాస్ సెమినార్ నుండి ఎన్. రాజేశ్వర్ రావు తిరిగి వచ్చాడు. వరల్డ్ క్లాసికల్ ఇంగ్లీష్ క్రిటికల్ ఎస్సేస్ చదివాను.

5. క్రిటికల్ ఎస్సేస్ చదివాను.

7. క్రిటికల్ ఎస్సేస్ చదువుతూ .. సాయంత్రం 6.30 కి థియాసాఫికల్ సోసైటీ మీటింగ్ కు. రాయప్రోలు అధ్యక్షుడు. కాటూరి మాట్లాడాడు. డి.వి.కె బాధ– ప్రేమ అనే అంశం పై మాట్లాడాడు.

8. హ్యూమన్ సిట్యుయేషన్ చదువుతూ

11. కన్నీటి పై కవిత్వం ప్రారంభించాను.

15. స్వతంత్ర లో మూడు కోతులు మొదటి భాగం ప్రచరించ బడింది.

16. పెయింట్ చేసాను. న్యూ డ్రమటిస్ట్ స్ చదివాను.

18. గోల్డెన్ సాండ్స్ పెయింట్ చేసాను. సాయంత్రం 6 గంటలకు సి. నారాయణ రెడ్డి, డి.ఆర్ పుస్తకాలు చూడటానికి ఇంటికి వచ్చారు.

19. కథలపై స్కూలు లో టీచర్లను ఉద్దేశించి ప్రసంగించటానికి రాసుకుంటూ ...

20. హ్యూమన్ సిట్యుయేషన్ చదువుతూ ... కవిత్వం పై పని చేస్తూ ...

21. స్కూలు టీచర్ల తో సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు .. కథలపై ప్రసంగ పాఠం చదివాను. 30 నిమిషాలు.

22. హేవ్ లాక్ ఎల్లీస్ వేవ్ ఆఫ్ లైఫ్ కొన్నాను. 4/8

23. గోల్డెన్ సాండ్స్ సాయంత్రం 4 గంటలకు పూర్తయింది.

24. బీ కథకు జయంతి నుండి 20 రూ మనియార్డర్ అందింది. కన్నీటి పై కవిత్వం ఎ. ఎస్.ఎం కు ఇచ్చాను.

25. రస్సెల్ 'బెస్ట్' చదివాను.

30. ల్యాండ్ స్కేప్ పెయింట్ చేసాను.

## సెప్టెంబర్

1.ఎన్సైక్లో పీడియా కు 40 రూ .

3. బేట్(Bate) సెలక్టెడ్ స్టోరీస్ రాధాకృష్ణ సంకలనం ఒకటి కొన్నాను. 7/-

5. ప్లాజాలో 'హెలీ బ్లాక్ అండ్ ది టైగర్' చూసాను. మంచి సినిమా. కమల,జోహార్. అక్కడి నుండి డ్రీం ల్యాండ్ కు వెళ్లి సోఫియా లారెన్స్ నటించిన లెయండ్ ఆఫ్ ది లాస్ట్ (Lyend of the last )చూసాను. పూర్తి శృంగార సినిమా. పదిగంటలకు ఇంటికి.

6. భార్యతో ,మొక్కపాటితో కలిసి సాయంత్రం 6.30 గంటలకు కృష్ణ లీల సినిమాకు.

16. ఉదయం 10 వరకు పాలెట్ నైఫ్ స్కెచ్ గీస్తూ ...

## అక్టోబర్

8. పురోహిత్ కు వెళ్లి టఫర్స్ కాండెల్ (Ptuffers candial ),పోర్ట్రయిట్ ఆఫ్ మామ్ 4/8రూ, క్రైమ్ ఇన్ అమెరికా 2రూ తెచ్చాను.

17. రాయప్రోలు ఈస్ట్ అండ్ వెస్ట్ కాపీ ఒకటి ఇచ్చాడు. హెచ్ పేజర్( Hesketch peasur )రాసిన లైఫ్ ఆఫ్ ఆస్కార్ వైల్డ్ 4/4రూ కు తెచ్చాను.

18. ఆస్కార్ వైల్డ్ చదువుతూ ...

20. లాంగ్వేజస్ కు వెళ్లి హెచ్ ఇ బేట్(H.E.Bate )కథల సంపుటాలు– పెంగ్విన్ ప్రచురణ– రెండు తెచ్చాను.

24. 1.30 కి ఓరియంట్ లాంగ్వేజస్ కు వెళ్లి దేవిట్ గార్నెట్ రాసిన యాస్పెక్ట్స్ ఆఫ్ లవ్ జేరోమిక్ జె (jeromik j )రాసిన త్రీ మేరీనా బోట్–పెంగ్విన్ –తెచ్చాను. ఆస్కార్ వైల్డ్ చదువుతూ ...

27. డి.వి.కె ,నారాయణ రెడ్డి ,సి.హెచ్. రంగాచార్యులు –విశ్వనాథ రామాయణ కల్పవృక్ష పునర్ వ్యాఖ్యానం గురించి ,అందులోని తప్పుల గురించి ,అతని అహంకారం గురించి రెండు గంటలు చర్చించారు. పింటో కు వెళ్లి లైఫ్ ఆఫ్ మాన్ పసేంట్ (Life of Man paseant ) 7/8 కి తెచ్చాను.

29. నాయని సుబ్బారావు script రైటర్ గా చేరాడు. పెరక్స్ కు ప్రోడ్యుసర్స్ కు మధ్యాహ్నం 2. 30కి గోపిలో పార్టీ ఇచ్చాడు.

30. దీపావళి సెలవు. సుబ్బులు తో కలిసి ఎ. కాళేశ్వర రావు గారి మనుమరాలు ఉష (మాలతీ మోహనరావు ల కూతురు ) బాలసారె విందుకు వెళ్లాను. ఆమె తో కలిసి షాపింగ్. 65 రూపాలకు సిల్క్ చీర ఆమెకు కొన్నాను.

## నవంబర్

6. 4711 టాస్క కథను కలకత్తా జర్నల్ కోసం ఇంగ్లిష్ లోకి అనువదిస్తూ ... వాల్టేయర్ కి సాంస్కృతిక కార్యక్రమం లో పాల్గొనటం గురించి జవాబు రాసాను.

7. కథ పై పని చేస్తూ ...

8. మధుబాబు ,డి.ఆర్ వచ్చారు. కథ పని .

10. త్రీ మెన్ ఇన్ ఎ బోట్ తెచ్చాను.

11. క్రూయిన్స్ (crouins) రచన అడ్వెంచర్స్ ఇన్ టు వరల్డ్ స్ చదివాను.

13. ది అర్బర్స్ డాగ్స్ (Theurber's dogs ) కొన్నాను. 2రూ

15. పబ్లిక్ గార్డెన్ కు వెళ్లి సాయంత్రం ఆరు వరకు 4 పేజీలు రాసాను.

18. దాశరధి నాటకం 'మహాశ్వేత' రికార్డ్ అయింది.

23. మద్రాస్ లో జరిగే అఖిల భారత రచయితల మహాసభలలో పాల్గొనమని ఆహ్వానం.

25. 'పని సులువు' హాస్య రచన మహిళా కార్యక్రమంలో స్టాఫ్ రమాదేవి,సావిత్రి,దుర్గ తదితరులు పాత్రలుగా ప్రొడ్యూస్ అయింది.

డిసెంబర్

1. డబ్లుయు హెచ్ ఆడెన్ కవిత్వం పెంగ్విన్ వారిది తెచ్చాను.

6. కవి గురించి కథ రాయటానికి సమాచారం సేకరించాను.

14. జిటి ఎక్స్ ప్రెస్ లో మద్రాస్ కు.

15. ఉదయం 4. 30 కి మద్రాస్. టీ.ఎస్ ఇలియట్ రెండు పుస్తకాల కోసం మౌంట్ రోడ్డు బుక్ సెంటర్ కు. SIFT తేనం పేటకు రిక్షాలో ఏర్పాట్లు చూసి బాడ్జ్ లు తీసుకొన్నాను.

16. శెట్టి SIFT లో దిగవిడిచాడు. సర్ సి.పి ఉపన్యాసం. భక్తవత్సలం ప్రారంభం.

17. మాస్ కమ్యునికేషన్ పేపర్ చదివాను.

19. టు వర్డ్ స్ ఇండియన్ ఫిక్షన్ పై పేపర్ చదివాను.

20. బహిరంగ సమావేశం శ్రీ శ్రీ ,జగన్నాధం మాట్లాడారు.

21. బాంబే మెయిల్ లో రేణిగుంట కు ఉదయం 11. 45 కు . ఒంటిగంటకు తిరుపతికి –

22. ఉదయం 5. 30 కి మొదటి బస్సులో కొండ పైకి –సర్వదర్శనం అయింది. 13 రూపాయలకు తోమాల సేవ. –కింది తిరుపతికి –సాయంత్రం 3కు . 6 గంటలకు మంగాపురం.

23. మద్రాస్ కు

25. మద్రాస్ నుండి తిరుగు ప్రయాణం.

26. ఉదయం 8. 30 కి హైదరాబాద్.

27. భార్య తో టెన్ కమాండ్ మెంట్స్ కు

*( కొనసాగింపు వచ్చేనెలలో)*

Post your comments